| | | | | | |
|---|---|---|---|---|---|
| రాగం | : | తాళం | : | గానం | : |
| రచన | : యం. పద్మినీ దేవి | | | సంగీతం | : కె. రామాచారి |

# 91. చిన్నారి

ప ॥ చిన్నారి చిరుదివ్వెలం ఆడిపాడేటి పసిపాపలం
అమ్మానాన్నంటే ప్రాణం మాకు అమ్మా నాన్నంటే ప్రాణం
మేము చేస్తాము అందిరతో స్నేహం ॥ చిన్నారి ॥

చ ॥1 పాఠశాల అంటే ప్రాణం మాకు టీచరంటే ఎంతో ఇష్టం
పాఠాలన్నీ చక చక చదివేస్తాం
మంచిమార్కులొస్తే ఎగిరి గంతేస్తాం
కమ్మనైన ఐస్క్రీమ్ కొట్టేస్తాం ॥ చిన్నారి ॥

చ ॥2 నేటి బాలలం మేము పెరిగి పెద్దవారమౌతాము
దేశాలన్ని మేనే తిరిగేస్తాం
భరతదేశ గౌరవం పెంచేస్తాం
శాంతిస్నేహం పెంచీ మేము దేశానికి వన్నె తెస్తాం ॥ చిన్నారి ॥